# భారత రాజ్యాంగం - ప్రాథమిక విధులు

గ్రూప్-2 సిలబస్‌లో భారత రాజ్యాంగం విభాగంలో ప్రవేశిక తరువాత ప్రాథమిక విధులను పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ క్రమసంఖ్య ప్రకారం ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు తర్వాత వచ్చే ప్రాథమిక విధులను సిలబస్‌లో మాత్రం ముందుగానే పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చేనాటికి ప్రాథమిక విధుల ప్రస్తావన రాజ్యాంగంలో లేదు. స్వాతంత్ర్యానికి పూర్వం 1946లో శ్రీమాన్ నారాయణ అగర్వాల్ రచించిన ''గాంధియన్ కాన్‌స్టిట్యూషన్ ఫర్ ఫ్రీ ఇండియా'' అనే గ్రంథంలో ప్రాథమిక హక్కులు, విధుల గురించి పేర్కొన్నారు. మహాత్మాగాంధీ ముందుమాట రాసిన ఈ గ్రంథంలో ప్రాథమిక విధులను నిర్వర్తిస్తేనే ప్రాథమిక హక్కులు లభించేలా చేయాలని ప్రతిపాదించారు.

## జాతీయగీతం కేసు

బిజోయ్ ఇమ్మాన్యుయేల్ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ (1986) కేసులో సుప్రీంకోర్ట్ జాతీయగీతం పాడకపోయినప్పటికీ అది అగౌరవపరచడం కాదని పేర్కొంది. కేరళలోని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్స్ జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం ప్రతి విద్యార్థి తరగతులు ప్రారంభం కావడానికి ముందు జాతీయగీతం పాడాల్సి ఉంది. దీనిని వ్యతిరేకించిన ఒక వర్గానికి చెందిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం సస్పెండ్ చేసింది. ఈ కేసులో సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానిస్తూ విద్యార్థులు జాతీయగీతం పాడే సమయంలో వరుసలో నిల్చుని ఉన్నారు కాబట్టి అది అగౌరవపరచడం కాదని, ప్రాథమిక హక్కుల్లోని మత స్వేచ్ఛ ప్రకారం తమ మతానికి వ్యతిరేకంగా ఉన్నట్లయితే జాతీయగీతాన్ని పాడాల్సిన అవసరం లేదని తీర్పునిచ్చింది. జస్టిస్ రంగనాథ్ మిశ్రా ప్రాథమిక విధులపై సుప్రీంకోర్ట్‌లో దాఖలు చేసిన పిటిషన్‌లో ఈ తీర్పును కూడా సవరించాల్సిందిగా కోరారు. దీనిపై స్పందిస్తూ ప్రాథమిక విధుల అమలుకు ప్రభుత్వం చట్టం చేయాలని ఆదేశించింది.

స్వాతంత్ర్యానంతరం, అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో (1975-77) పౌరులకు హక్కులతో పాటు ప్రాథమిక విధులను కూడా నిర్దేశించాల్సిన అవసరాన్ని గుర్తించారు. ఐక్యరాజ్యసమితి ఆమోదించిన ''యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్'', సోవియట్ యూనియన్ రాజ్యాంగం స్ఫూర్తితో మన రాజ్యాంగంలో కూడా ప్రాథమిక విధులనే భావనను చేర్చేందుకు, రాజ్యాంగంలోని ఇతర అంశాలను కూడా తగిన విధంగా సవరించేందుకు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) 1976లో స్వరణ్‌సింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 8 రకాల విధులను సూచించింది. అవి

1) రాజ్యాంగాన్ని, చట్టాలను గౌరవించి పాటించాలి.
2) జాతిఏకత, సమైక్యతలను పటిష్టపరిచే విధంగా దేశసార్వభౌమాధికారాన్ని పరిరక్షించాలి.
3) రాజ్యాంగంలో పేర్కొన్న ప్రజాస్వామ్య సంస్థలను అగౌరవపరిచే పనులు చేయరాదు.
4) దేశ రక్షణ కొరకు సైన్యంలోనూ, జాతీయ సర్వీసులోనూ చేరడానికి సిద్ధంగా ఉండాలి.
5) మతతత్వాన్ని వదలిపెట్టాలి.
6) రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాల అమలుకు సహకరించి సామాజిక, ఆర్థిక న్యాయాన్ని పెంపొందించాలి.
7) హింసను వదలి ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలి.
8) చట్ట ప్రకారం పన్నులు చెల్లించాలి.

ఈ కమిటీ నివేదికను కూడా పరిగణనలోకి తీసుకొని 42వ రాజ్యాంగ సవరణ చట్టం, 1976 ద్వారా భారత రాజ్యాంగంలో భాగం -IV Aను, ఆర్టికల్ 51-Aను ప్రవేశపెట్టారు. ఇది జనవరి 3, 1977నుంచి అమలులోకి వచ్చింది. ప్రాథమిక విధులతో కూడిన ఈ భాగాన్ని చేర్చడం ద్వారా జాతి సమైక్యత, గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యతను పౌరులందరికీ స్పష్టంగా తెలియజేశారు. ఆర్టికల్ 51-Aలో పది రకాల విధులను చేర్చారు. అవి.

1) రాజ్యాంగాన్ని, దాని లక్ష్యాలను, వ్యవస్థలను, జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని గౌరవించాలి.
2) భారత స్వాతంత్ర్యోద్యమం నాటి ఉన్నత ఆశయాలను గౌరవించి కాపాడాలి.
3) భారతదేశ సార్వభౌమాధికారాన్ని, ఏకతను, సమైక్యతను పెంపొందింపచేయాలి.
4) దేశ రక్షణకు పాటుపడాలి, అవసరమైతే జాతీయ సేవకు సిద్ధపడాలి.
5) మత, భాష, ప్రాంతీయ విభేదాలకు అతీతంగా భారత ప్రజలందరి మధ్య సోదరభావాన్ని పెంపొందించాలి. స్త్రీలను అగౌరపరిచే ఆచారాలను నిషేధించాలి.
6) సుసంపన్నమైన భారత చారిత్రక వారసత్వాన్ని, భిన్న సంస్కృతిని రక్షించాలి.
7) అడవులు, నదులు, సరస్సులు, వన్యమృగాలతో కూడిన సహజ పరిసరాలను కాపాడాలి. జీవరాశిపై దయ కలిగిఉండాలి.
8) శాస్త్రీయ దృక్పథాన్ని, మానవత్వాన్ని, ఆలోచనాయుత పరిశీలనాభావాల్ని పెంపొందించుకోవాలి.
9) హింసను వదలి ప్రభుత్వ ఆస్తులను రక్షించాలి.
10) వ్యక్తిగత, సమిష్టి రంగాల్లో అత్యున్నత కృషిచేసి జాతి అభివృద్ధికి తోడ్పడాలి.

స్వరణ్‌సింగ్ కమిటీ తన నివేదికలో ప్రాథమిక విధులను నిర్లక్ష్యం చేసినవారికి తగిన శిక్షలు విధించాలని సిఫార్సు చేసినప్పటికీ, రాజ్యాం

### ప్రాథమిక విధుల అమలు – చట్టాలు

ప్రాథమిక విధులపై ఏర్పాటు చేసిన వర్మ కమిటీ, అవి అమలు కాకపోవడానికి కేవలం తగిన చట్టాలు లేకపోవడమే కారణం కాదని, ప్రభుత్వం సరైన ప్రణాళికను అమలు చేయకపోవడం కూడా కారణమే అని స్పష్టం చేసింది. ప్రాథమిక విధుల అమలుకు సంబంధించి ప్రస్తుతం ఉన్న చట్టాలను అది ఒక జాబితాగా పేర్కొంది. అవి

| | |
|---|---|
| 1) దిప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ హానర్ యాక్ట్, 1971 | • జాతీయగీతం, జాతీయ పతాకం, రాజ్యాంగాల గౌరవ రక్షణ కొరకు చేసింది. |
| 2) ది ఎంబ్లమ్స్ అండ్ నేమ్స్ (ప్రివెన్షన్ ఆఫ్ ఇంప్రాపర్ యూజ్) యాక్ట్, 1950 | • జాతీయ పతాకం, జాతీయ గీతాలను అసాధారణంగా ఉపయోగించడాన్ని నిరోధిస్తుంది. |
| 3) ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా | • జాతీయ పతాకం ఎగరేయడానికి సంబంధించిన నియమ, నిబంధనలను తెలుపుతుంది. |
| 4) ఇండియన్ పీనల్ కోడ్ | • జాతి, కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టడం, జాతి సమైక్యతను విచ్ఛిన్నం చేయడాన్ని శిక్షిస్తుంది. |
| 5) అన్‌లాఫుల్ ఆక్టివిటీస్ (ప్రివెన్షన్) యాక్ట్, 1967 | • మతతత్వ సంస్థలను చట్టవ్యతిరేక సంస్థలుగా ప్రకటిస్తుంది. |
| 6) ప్రొటక్షన్ ఆఫ్ సివిల్‌రైట్స్ యాక్ట్, 1955 | • వ్యక్తి గౌరవాన్ని కాపాడుతుంది. |
| 7) రిప్రజంటేషన్ ఆఫ్ పీపుల్ యాక్ట్, 1951 | • కుల, మత, ప్రాంతీయ బేధాలను ప్రోత్సహించి ఓట్లను పొందడాన్ని నిషేధిస్తుంది. |

గంలో మాత్రం ఈ అంశాన్ని చేర్చకుండా పౌరుల అంతరాత్మ ప్రబోధానికి వదిలిపెట్టారు. సుప్రీంకోర్ట్ ప్రాథమిక విధుల అమలుపై ప్రభుత్వానికి ఇచ్చిన నోటీసుకు స్పందించి, భారత ప్రభుత్వం 1998 జులైలో జస్టిస్ జేఎస్ వర్మ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ప్రాథమిక స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు ప్రాథమిక విధులను బోధించడం; పాఠ్య, పాఠ్యేతర అంశాల్లో వీటిని భాగం చేయడం; ఎన్‌సీఈఆర్‌టీ ద్వారా ప్రస్తుతం అమల్లో ఉన్న పథకాన్ని పరిశీలించడం; అనియత విద్య, ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించడం అనే అంశాలపై సూచనలు చేయడం ఈ కమిటీ బాధ్యత. ఈ కమిటీ 1999లో సమర్పించిన రిపోర్టులో ముఖ్యాంశాలు...

1) ప్రజల్లో అవగాహన కల్పించే సంస్థను ఏర్పాటు చేయాలి.
2) ప్రాథమిక విధులను ప్రభుత్వ ప్రచురణలు, డైరీలు, కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలల్లో ప్రదర్శించాలి.
3) ఆలిండియా రేడియో, దూరదర్శన్, ఇతర ఛానల్‌ల్లో ప్రసారం చేయాలి.
4) పౌరసత్వ విలువలపై స్వతంత్ర్య ప్రతిపత్తి ఉన్న అంబుడ్స్‌మెన్ తరహా వ్యవస్థ ఏర్పాటు.
5) అందరికీ అర్థమయ్యే భాషల్లో, స్థాయిల్లో చిన్న, చిన్న పుస్తకాలను ప్రచురించాలి.
6) సమాజంలో సాంస్కృతిక విలువలు, నైతికత, వారసత్వ విలువలను దెబ్బతీసే సినిమాలు, సీరియళ్లు, ప్రసారసాధనాలను నియంత్రించాలి.
7) పాఠ్య, పాఠ్యేతర అంశాల్లో పాఠశాలల నుంచి ఉపాధ్యాయ శిక్షణా సంస్థల వరకు ప్రాథమిక మార్పులు చేయాలి.
8) అన్ని ఉపాధ్యాయ శిక్షణ సంస్థల్లో ఎన్‌సీసీని తప్పనిసరి చేయాలి.
9) జనవరి 3వ తేదీని ప్రాథమిక విధుల దినంగా ప్రకటించాలి.
10) ఎన్నికలలో ఓటు వేయడం, పన్నులు చెల్లించడం, అన్యాయాలను ఎదుర్కోవడం అనేవి ప్రాథమిక విధుల్లో చేర్చాలి.

గత 50 ఏళ్ల రాజ్యాంగం పనితీరును పరిశీలించి, రాజ్యాంగ మౌలిక సూత్రాల పరిధిలో రాజ్యాంగానికి చేయవలసిన సవరణలను సూచించడానికి భారత ప్రభుత్వం ఫిబ్రవరి 2000లో ''నేషనల్ కమిషన్ టు రివ్యూ ది వర్కింగ్ ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్'' (ఎన్‌సీఆర్‌డబ్ల్యూసీ)ని ఏర్పాటు చేసింది. జస్టిస్ ఎమ్ఎన్ వెంకటాచలయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కమిషన్ 'ఎఫెక్చుయేషన్ ఆఫ్ ఫండమెంటల్ డ్యూటీస్' పేరుతో ఒక సంప్రదింపుల పత్రాన్ని విడుదల చేసింది. ఈ పత్రంపై వచ్చిన సలహాలను, వర్మ కమిటీ నివేదికను పరిశీలించిన పిమ్మట పౌరుల హక్కులపై అవగాహన కలిగించడం ఎంత ముఖ్యమో పౌరులవిధులపై అవగాహన కూడా అంతే ముఖ్యం అని పేర్కొంది. వర్మ కమిటీ సిఫార్సులతో ఏకీభవించడమే కాకుండా ప్రాథమిక హక్కులపై అవగాహన, సున్నితత్వాలను ప్రజల్లో పెంపొందించడం, ప్రభుత్వ తక్షణ, అత్యంత ముఖ్యమైన కర్తవ్యం కావాలని సూచించింది. అంతేకాకుండా పిల్లల విద్య, శారీరక, నైతిక విలువల అభివృద్ధికిగానూ బాధ్యతయుతమైన, కుటుంబవిలువలు ఉన్న తల్లిదండ్రులుగా ఉండడం, ప్రతి పారిశ్రామిక సంస్థ తమ సిబ్బంది పిల్లలకు విద్యను అందించడం అనే మరో రెండు విధులను కూడా ప్రాథమిక విధులుగా 51-A ఆర్టికల్‌లో చేర్చాలని సూచిస్తూ తన తుది నివేదికను మార్చి 31, 2002లో ప్రభుత్వానికి సమర్పించింది.

వీటిన్నింటి ఫలితంగా 86వ రాజ్యాంగ సవరణ 2002 ద్వారా రాజ్యాంగంలోని ప్రాథమిక విధుల్లో మరొక విధిని కూడా చేర్చడం జరిగింది. ''6 నుంచి 14 సంవత్సరాల మధ్య వయసు పిల్లలకు విద్యను అందించడం తల్లిదండ్రుల లేదా సంరక్షకుల విధి'' అని ఇది తెలుపుతుంది. సుప్రీంకోర్ట్ మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంగనాథ్ మిశ్రా దాఖలు చేసిన పిటీషన్‌పై స్పందిస్తూ సుప్రీంకోర్ట్ ఆగస్టు, 2003లో ప్రభుత్వాన్ని ప్రాథమిక విధుల అమలుకు అవసరమైన చట్టాలను చేయాలని ఆదేశించింది. వర్మ కమిటీ ప్రాథమిక విధుల అమలుపై చేసిన సూచనలన్నింటినీ సుప్రీంకోర్ట్ అంగీకరించి ప్రభుత్వానికి పై విధంగా ఆదేశాలు ఇచ్చింది.

## గత పోటీ పరీక్షల్లో వచ్చిన ప్రశ్నలు

1. **ప్రాథమిక విధులను రాజ్యాంగంలో చేర్చినపుడు ప్రధానమంత్రిగా ఉన్నది ఎవరు?**
   ఎ) చరణ్‌సింగ్ బి) ఇందిరా గాంధీ
   సి) రాజీవ్ గాంధీ డి) వీపీ సింగ్
2. **ప్రాథమిక విధులు అనే భావన ఏ రాజ్యాంగంలో లేదు?**
   ఎ) సోవియట్ యూనియన్ బి) అమెరికా
   సి) ఇంగ్లండ్ డి) బి, సి
3. **స్వరణ్‌సింగ్ కమిటీ ఎన్ని రకాల ప్రాథమిక విధులను సిఫార్సు చేసింది?**
   ఎ) 7 బి) 8 సి) 9 డి) 10
4. పదకొండో ప్రాథమిక విధిని 51-A (K) ని రాజ్యాంగంలో చేర్చిన రాజ్యాంగ సవరణ ఏది?
   ఎ) 42 బి) 44 సి) 86 డి) 88

**సమాధానాలు: 1) బి 2)డి 3)బి 4)సి**

ప్రాథమిక విధులు భారత రాజ్యాంగంలోని యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్ నుంచి గ్రహించారు. 1976లో కాంగ్రెస్ ప్రభుత్వం సర్దార్ స్వర్ణసింగ్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. భారతదేశంలో అత్యవసర కాలం (1975-77)లో ప్రాథమిక విధుల ఆవశ్యకత ఏర్పడింది.

## స్వర్ణసింగ్ కమిటీ సిఫార్సులు

- రాజ్యాంగం, చట్టం పట్ల పౌరులు గౌరవం, విధేయత కలిగి ఉండాలి
- సార్వభౌమాధికారాన్ని, సమైక్యతను పటిష్టపరిచే రీతిలో పౌరులందరూ నడుచుకోవాలి
- రాజ్యాంగంలో పేర్కొన్న ప్రజాస్వామిక సంస్థల గౌరవానికి, అధికారానికి భంగం వాటిల్లే పనులు చేయకూడదు
- పౌరులు దేశ రక్షణను గుర్తించాలి. అవసరమైనప్పుడు సైన్యంలో, జాతీయ సర్వీసులో చేరడానికి సిద్ధంగా ఉండాలి
- మతతత్వాన్ని విడనాడాలి
- ఆదేశిక సూత్రాల అమలులో సహకరించాలి. సామాజిక, ఆర్థిక, న్యాయ సాధనకు సమష్టిగా కృషి చేయాలి
- హింసను విడనాడి ప్రభుత్వ భద్రతకు తోడ్పడాలి
- చట్టప్రకారం పన్నులు చెల్లించాలి

ఎవరైతే పైన పేర్కొన్న విధులను పాటించరో వారిని శిక్షించేందుకు చట్టాలను రూపొందించే అధికారం పార్లమెంటుకు ఉండాలని స్వర్ణ సింగ్ కమిటీ సూచించింది.

## 42వ రాజ్యాంగ సవరణ – విధులు

స్వర్ణసింగ్ కమిటీ సిఫార్సులలో కొద్దిపాటి మార్పులు చేశారు. 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ చట్టంలో విధులను చేర్చారు. భారత రాజ్యాంగ చట్టంలో 51ఎ నిబంధన ప్రకారం కింది విధులను రూపొందించారు.

- రాజ్యాంగాన్ని దాని లక్ష్యాలను, వ్యవస్థలను, జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని ఆలపించాలి.
- జాతీయ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఉత్తేజపరిచిన ఉత్తమ ఆదర్శాలను అనుసరించాలి.
- భారతదేశ ఏకత, సమగ్రత, సార్వభౌమాధికారాలను సంరక్షించాలి.
- దేశ రక్షణ కోసం పాటుపడాలి. అవరసమైతే జాతీయ సేవలో పాల్గొనాలి.
- భారత ప్రజల మధ్య స్వాతంత్ర్య భావనను పెంపొందించాలి. స్త్రీలను అవమానపరిచే ఆచారాలను విడనాడాలి.
- భారతదేశ సంస్కృతి గొప్పదనాన్ని కాపాడాలి.
- సహజ వాతావరణాన్ని, వన్యమృగాలను సంరక్షించాలి, అభివృద్ధి చేయాలి.
- శాస్త్రీయ దృక్పథం, సంస్కరణ విధానాలను కలిగి ఉండాలి, ప్రోత్సహించాలి.
- ప్రభుత్వ ఆస్తులను కాపాడాలి, హింసాయుత చర్యలను విడనాడాలి.
- వ్యక్తి సమష్టి కార్యకలాపాల ద్వారా అన్ని రంగాల్లోనూ శ్రేష్టతను కాపాడాలి.
- 86వ సవరణ (2002) ప్రకారం ఆరేళ్ల నుంచి 14 ఏళ్లలోపు బాల బాలికలకు విద్యా హక్కును కల్పించాలి. ఇవి 51ఎ నిబంధన ప్రకారం రూపొందించిన విధులు.

## ప్రాథమిక విధులు – ప్రాముఖ్యత

దేశం, సమాజం, ఇతరులకు ప్రాథమిక విధులు ప్రయోజనాన్ని చేకూరుస్తాయి. ఇవి దేశం పట్ల క్రమశిక్షను, విధేయతను కలిగిస్తాయి. వ్యక్తిని అన్ని రంగాల్లోనూ ప్రాథమిక విధులు ప్రోత్సహిస్తాయి. దేశంలో విపత్తులు తలెత్తినప్పుడు ఇవి తోడ్పడతాయి.

## ప్రాథమిక విధులు – విమర్శలు

- ప్రాథమిక విధులు అన్ని రంగాల్లోనూ కలవకపోవటం
- విధులలో స్పష్టత లేకపోవటం
- న్యాయసమ్మతి కలిగి ఉండకపోవటం
- విధులు అంతగా ప్రయోజనం చేకూర్చకపోవటం

## వర్మ కమిటీ (1999)

న్యాయపరంగా కొన్ని విధులను అమలు చేసేందుకు వర్మ కమిటీ కింది సూచనలను చేసింది.

- జనవరి 3వ తేదీని ప్రాథమిక విధుల దినంగా ప్రకటించాలి.
- పౌరసత్వ విలువలను కాపాడేందుకు స్వయం ప్రతిపత్తి గల సంస్థలను ఏర్పాటు చేయాలి
- ఆకాశవాణి, దూరదర్శన్‌ల ద్వారా ప్రాథమిక విధులను ప్రచారం చేయాలి.